Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 126 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 14-05-2025 పేజీలు :12 వెల : 2/-

# ఇక పాక్‌కు నిద్రలేని రాత్రులే

- ఉగ్రవాదం అంటే క్షణాలలో ఖతం చేస్తాం - ప్రధాని మోదీ
- పాక్‌లో టెర్రరిస్ట్‌లు ఎక్కడ దాగి ఉన్నా, ఇళ్లలోనూ వెతికి, వేటాడి అంతం చేస్తాం : ప్రధాని
- ఆపరేషన్ సిందూర్ భారత కొత్త సాధారణ విధానం
- త్రివిధ దళాల సమన్వయం అద్భుతం అన్న మోదీ



అదంపూర్ - మన సోదరులు, కూతుళ్ల సింధూరాన్ని తుడిచేస్తే.. ఉగ్రవాదుల ఇళ్లల్లోకి దూరి మరీ చంపివేశామని, వారిని పెంచి పోషిస్తున్న దేశానికి వెన్నులో వణకు పుట్టించామన్నారు ప్రధాని మోదీ ., భారత సైన్యం ఎదురుగా నిలిచి పోరాడిందని అన్నారు. సైన్యం ఉగ్రవాదుల స్థావరాలను మట్టిలో కలిపేసిందన్నారు. ఉగ్రవాద స్థావరాలతో పాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని, భారతదేశంలోని సామాన్యుల జోలికి వచ్చినవారికి వినాశనమేనని అన్నారు. మన డ్రోన్లు, క్షిపణులను తలచుకుంటే పాక్‌కు నిద్రపట్టదన్నారు.పాకిస్థాన్ ధ్వంసం చేశామని ఫేక్ ప్రచారం చేసుకుంటున్న ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను నేడు మోడీ సందర్శించారు. అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సైనికులను మోదీ అభినందించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ గురించి ముచ్చటించారు. అనంతరం పాక్ డ్రోన్లను, మిస్సైల్స్ ను గాలిలోనే కుప్పకూల్చిన అక్కడ మోహరించి ఉన్న ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు మోదీ.

2



# పాక్ దుష్టబుద్ధి

- హతమైన ఉగ్రవాదులకు ఏకంగా రూ.14 కోట్లు నజరానా
- ఉగ్రవాదులకు పాక్ అండ గ్లోబల్ టెర్రరిస్ట్ మసూద్ అజార్‌కు భారీ నజరానా..
- రూ. 14 కోట్లు ప్రకటించిన దుష్ట పాకిస్థాన్ సర్కార్!

**ఇస్లామాబాద్ :** ఉగ్రవాదుల బడాడాన్‌కి మరచి పోలేని గుణపాఠం చెప్పింది మన ఆపరేషన్ సింధూర్. ఉగ్రసౌధం కళ్లముందే పేకమేడలా కూలిపోయింది. తట్టుకోలేక ఘొల్లుమని ఏడ్చాడు. అంతలోనే బాధా లేదు భయమూ లేదంటూ విర్రవీగాడు. ఫ్యామిలీ అంతా నేలకొరిగినా ఆ ఉగ్రముష్కరుడు మాత్రం వాగుతూనే ఉన్నాడు. ఉగ్రశిబిరాలు నేలమట్టమైనా విర్రవీగుతూనే ఉన్నాడు. అలాంటి ఉగ్రముష్కరుడికి దుష్ట పాకిస్థాన్ ప్రత్యేక నజరానా ప్రకటించింది. కరుడుగట్టిన అండర్‌గ్రౌండ్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు 14 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు పాకిస్తాన్ సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలందరికీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించనున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీని కోసం షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం షహాద్ ప్యాకేజీని ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో జైషే మహ్మద్ చీఫ్ మసూద్

మిగతా 2లో



# వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు: కొండా సురేఖ

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అలాగే వన్య ప్రాణులకు తాగునీరుఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని సూచించారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్‌లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అటవీ శాఖ తరపున ఏం చర్యలు తీసుకుంటున్నదీ వైల్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా

మిగతా 2లో



# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు

**న్యూఢిల్లీ :** పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. సిజెఐగా సంజీవ్ ఖన్నా పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యకలాపాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖన్నా మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలో ఏదైనా చేయాలని అనుకొంటున్నట్లు చెప్పారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా హైకోర్టు

మిగతా 2లో

# కాటేసిన కల్తీ మద్యం.. 17 మంది మృతి



**అమృత్‌సర్ :** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. కల్తీ మద్యం తాగి 17 మంది మృత్యువాత పడ్డారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సోమవారం అమృత్‌సర్ జిల్లాలోని మజితా బ్లాక్‌లోని భంగాలీ కలాన్, పాటల్‌పురి, థారీవాల్, సంఘు, మరారి కలన్ గ్రామాలకు చెందిన కొంతమంది ప్రజలు కల్తీ మద్యం తాగిన కొద్దిసేపటికే అస్వస్థతకు గురయ్యారు. వారిని దగ్గరలోని అమృత్‌సర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 17 మంది చనిపోయారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి శాన్వే ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఈ

మిగతా 2లో



# రాష్ట్రంలో బీర్ల కొరత?

2

# ధాన్య రాశులపై రైతన్నల ఆత్మహత్యలు.. అందాల రాశుల వీక్షణంలో రేవంత్



**హైదరాబాద్ :** ఒకవైపు దేశం కోసం మనవాళ్లు యుద్ధం చేస్తుంటే.. మరోవైపు రైతులు తమ పంట అమ్ముకోవడానికి మరో యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ధాన్యం రాశులను గాలికి వదిలేసి అందాల రాసుల చుట్టూ సీఎం తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు. రైతుల దగ్గర పంటను కొనడం లేదు.. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగకుండా జాప్యం చేస్తున్నారు.. రైతులకు 4 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి పడింది.. రైతు పెట్టుబడి సాయం అందించడంలో కూడా జాప్యం కొనసాగుతుందని హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతుల ధాన్యంలో తరుగు తీయమని

మిగతా 2లో

# ఇక పాక్‌కు నిద్రలేని రాత్రులే

ఈ చర్య ద్వారా, పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. అనంతరం సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ, నేటి నుంచి పదేళ్ల తర్వాత భారత పరాక్రమం గుర్చి చర్చ వస్తే.. మీ అందరి గురించే చర్చించాల్సి ఉంటుందని, భవిష్యత్తు తరానికి మీరంతా సరికొత్త ప్రేరణగా నిలిచారని సైన్యాన్ని కొనియాడారు. ఈ వేదిక మీద నుంచి త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్‌కు సెల్యూట్ చేస్తున్నానని, మీ పరాక్రమం కారణంగా ఆపరేషన్ సింధూర్ గురించి యావత్ ప్రపంచం చర్చించుకుంటోందన్నారు. ఈ ఆపరేషన్‌లో భారత సమాజం మొత్తం మీ వెంట నిలిచిందని, భారతీయులందరి మీకోసం ప్రార్థన చేశారన్నారు. భారతీయులందరికీ.. సైనిక బలగాలు, వారి కుటుంబాలపై కృతజ్ఞత ఉందన్నారు. భారతదేశం బుద్దుడి నేల, అలాగే గురుగోవింద్ సింగ్ నేల కూడా అని వ్యాఖ్యానించారు. అణుబాంబు హెచ్చరికలను భారత సైన్యం చిత్తు చేసిందని, ఎక్కడైనా వినిపించేది ఒక్కటే భారత్ మాతాకి జై అని అన్నారు. మీరు చరిత్ర సృష్టించారు..మీ దర్శనం కోసం నేను వచ్చానని అన్నారు.

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు.మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు.

మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి.. చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు.

కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. అన్నింటిని కనిపెట్టి ప్రజలకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా పాక్ సైనికి శిబిరాలపైనా, విమాన బేస్ క్యాంప్ లపై దాడి చేశామని తెలిపారు మోదీ..

# పాక్ దుష్టబుద్ధి

అజార్ ఇంటిపై భారత్ సైన్యం దాడి చేసింది. బహవల్పూర్‌లో ఉన్న మసూద్ ఇల్లు నేలమట్టం అయ్యింది. ఈ ఘటనలో మసూద్‌తో సంబంధం ఉన్న 14 మంది అక్కడికక్కడే మరణించారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ప్రభుత్వం షహీద్ ప్యాకేజీ నుండి మసూద్ కు రూ.14 కోట్లు ఇవ్వడానికి సిద్ధమవుతోంది.ఇదిలావుంటే, దాడి తర్వాత, మసూద్ అజార్ స్వయంగా ఒక ప్రకటన విడుదల చేశాడు. భారతదేశం చేసిన ఆపరేషన్ వల్ల తన అక్క, బావమరిది తోపాటు అతని పిల్లలు మరణించారని మసూద్ చెప్పాడు. దీని తరువాత, మసూద్ సోదరుడు రవూఫ్ మరణ వార్త కూడా బయటకు వచ్చింది. పాకిస్తాన్ మీడియా ప్రకారం, ఈ దాడిలో రవూఫ్ కూడా మరణించాడు. ఈ మరణాల వార్త విన్న తర్వాత మసూద్ చాలా కలత చెందాడు. మసూద్ ఒక లేఖ విడుదల చేశాడు. నేను ఇప్పుడు జీవించాలని అనుకోవటం లేదని. నేను కూడా ఇప్పుడు చనిపోవాలనుకుంటున్నాను అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. మసూద్ కుటుంబానికి చెందిన ఉగ్రవాదులందరినీ చంపారు. వారందరికీ మసూద్ సంరక్షకుడు. మసూద్ బావమరిది తన సొంత మదర్సాలో పిల్లలకు శిక్షణ ఇచ్చేవాడు. సోదరి కూడా మసూద్ ఇంట్లో నివసించేది. అదేవిధంగా, అతని సోదరుడు జైషేతో సంబంధం కలిగి ఉన్నాడు. కాందహార్ విమాన హైజాక్ కేసులో ప్రధాన సూత్రధారి కూడా. అంటే, ప్రకటించిన పరిహారం మొత్తం ప్రకారం, ప్రతి ఉగ్రవాదికి మసూద్‌కు రూ. 1 కోటి ఇవ్వడం జరుగుతుంది. అయితే, బహావల్‌పూర్‌లో చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన డబ్బు ఎవరికి ఇస్తారన్న దానిపై పాకిస్తాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు.

మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్‌లో మసూద్ అజార్ బహావల్ పూర్ స్థావరం పూర్తిగా నేలమట్టమైంది. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ హెడ్‌క్వార్టర్ ఇదే. బహావల్ పూర్ పాక్‌లో 12వ అతిపెద్ద నగరం.. ఇక్కడున్న జామియా మసీద్ సుభాన్ అల్లా కాంప్లెక్స్ నుంచి జైషే మహమ్మద్ టెర్రర్ ప్లాన్స్ వేస్తోంది. దాదాపు 18 ఎకరాల్లో ఉంది ఆ సంస్థ టెర్రర్ క్యాంప్ ఉంది. దాన్ని సమాధి చేయడంతో మసూద్ అజార్ రగిలిపోతున్నాడు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పటి నుండి మసూద్ అజార్ అజ్ఞాతంలో ఉన్నాడు.

మసూద్ అజార్ మొదట్లో హర్కతుల్ ముజాహిద్దీన్ అనే ఉగ్రవాద సంస్థతో మొదలుపెట్టి.. 2000 సంవత్సరంలో జైష్-ఎ-మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. మసూద్ అజార్‌ని 1994లో భారత ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతన్ని విడిపించేందుకు ఉగ్రవాదులు 1999లో భారత విమానాన్ని హైజాక్ చేశారు. దీంతో అతనితో పాటు మరో ఇద్దరిని భారత్ విడుదల చేయాల్సి వచ్చింది. ఇప్పుడు అతడ్ని మట్టుబెట్టేందుకు భారత్ ఆర్మీ దూకుడు మీదుంది.

ఆపరేషన్ సింధూర్ తర్వాత మసూద్ అజార్ పరిస్థితేంటన్నది ఎవరికీ తెలీట్లేదు. మసూర్ అజార్ ఇప్పుడెక్కడున్నాడు..? ఎప్పుడూ హై సెక్యూరిటీ కల్పించే పాకిస్థాన్ ప్రభుత్వమే అతనికి సెక్యూరిటీ కల్పించిందా..? లేక మరెక్కడైనా దాక్కున్నాడా అన్నది తెలియట్లేదు. అంతేకాదు ప్రతీకారం తప్పదన్న లేఖ అతనిదేనా.. లేకపోతే ఉగ్రగురువు పోవటంతో అతని తోకలెవరన్నా వదిలారా అన్న డౌట్ కూడా ఉత్పన్నమవుతోంది. మరోవైపు మసూద్ అజార్‌పై భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు కథ మిగిలే ఉందంటూ ఆయన కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి.

# సదుపాయాలు కల్పించండి.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి :** ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం మౌలాలి, నేరేడ్‌మెట్ డివిజన్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర చేసి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధురానగర్‌లోని డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్‌లో ఓల్టేజ్, విద్యుత్ దీపాల సమస్యలు పరిష్కరించాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియాలో పరికరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను పక్కకు జరిపి ఎత్తు పెంచాలన్నారు.

మారుతీనగర్‌లో ఆధునిక డ్రైనేజీ, సీసీరోడ్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వరద నీరు ప్రవహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్, డీఈ మహేశ్, ఏఈ సృజన, జలమండలి డీజీఎం రాజు ఏఈ నవీన్, ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మి, స్ట్రీట్ లైట్స్ ఏఈ వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, మల్కాజిగిరి సర్కిల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వెంకన్న, జీకే హనుమంత రావు, శివ కుమార్, మధుసూదన్ రెడ్డి, శ్రీను, శంకర్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, సుధీర్, రాజు, అవినాశ్, నవీన్, వినీత్, సందీప్, శోభ, మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర, దేవరాజ్, సూర్యనారాయణ, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మనోజ్, వినీత్, నాగభూషణం కిరీట్ రెడ్డి, అమీనుద్దీన్



సత్యనారాయణ, భాగ్యనంద్, ఉస్మాన్, శైలేందర్, మారుతి ప్రసాద్, సంతోష్ గుప్తా, దినేశ్, మహేశ్, రాజశేఖర్ రెడ్డి, వంశీ, నవాబు, నర్సింగరావు, ఈస్ట్ మారుతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి మాధవాచారి, సాయికుమార్, కోటేశ్వరరావు నర్సింగ్ రావు ప్రసాద్, సయ్యద్, రామకృష్ణ, రెహమాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడింగ్‌తో కోట్లు కొల్లగొడుతున్నారు..!

**- అధిక లాభాలు ఆశచూపి.. ముగ్గులోకి దించి.. - ఒక్కొక్కరు పలు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు..**

**- అయినా బాధితులకు అనుమానం కల్గని వైనం.. - ఒక్కో ఘటనలో కోట్లు కొట్టేస్తున్న సైబర్‌నేరగాళ్లు**



**హైదరాబాద్:** సైబర్ నేరగాళ్లు ట్రేడింగ్ ఫ్రాడ్‌కు పాల్పడుతూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఒక్క కమిషనరేట్ పరిధిలోనే రోజుకు కోటి, రెండు కోట్లు.. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 కోట్ల వరకు కేవలం ట్రేడింగ్‌కు సంబంధించి మోసాలకు పాల్పడుతున్నారు. అయితే మోసపోతున్నవారిలో బాగా చదువుకున్నవారే అధికంగా ఉండడం గమనార్హం. ఒక బ్రోకరేజ్ సంస్థ తరపున డీమాట్ ఖాతా తెరిచి, స్టాక్స్ ట్రేడింగ్ చేస్తున్నారంటే ఒకే ఖాతా నుంచి లావాదేవీలు జరగాలి. కానీ బాగా చదువుకున్న వాళ్లు కనీసం ఈ విషయాన్ని కూడా గుర్తు పట్టడం లేదు.సైబర్‌నేరగాళ్లు.. తమ సొంత యాప్‌లు, వెబ్‌సైట్లలో లాగిన్ ఐడీలు ఇచ్చి అందులో నుంచే స్టాక్స్ కొనిపిస్తున్నారు. ఆయా వెబ్‌సైట్లు, యాప్‌ల్లో నుం చి కాకుండా యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ల ద్వారా ఎప్పటికప్పుడు బ్యాంకు ఖాతాలను బాధితులకు పంపిస్తూ ఆయా ఖాతా ల్లో డబ్బులు డిపాజిట్ చేయాలని సూచన లు చేస్తున్నారు. ఇక్కడే బాధితులు ఎందుకు వివిధ ఖాతాలు ఇస్తున్నారని అనుమానించి ఆరా తీస్తే అది మోసమని తేలేది.. కానీ బాధితులు ఎవరు కూడా ఆ పని చేయకుం డా నిండా మునుగుతున్నారు. ఒక్క రోజులోనే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రే డింగ్‌కు సంబంధించి సుమారు 2కోట్ల వర కు సైబర్‌నేరగాళ్ల చేతిలో మోసపోయారు.

బాలాపూర్‌కు చెందిన ఒక రిటైర్డు సైంటి స్ట్ భార్య ఫోన్ నంబర్‌ను అవరిగఫిన్ ఎన్ఎన్ఎంఎస్116 అనే పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేశారు. దాని కి దివ్యశర్మ అనే పేరుతో అడ్మిన్‌గా ఉం టూ ట్రేడింగ్‌లో బాగా సంపాదించవచ్చంటూ సూచనలు చేశారు. బాధితుడు రూ.20వేలతో ట్రేడింగ్ ప్రారంభించడంతో మొదట లాభాలు చూపించారు. వారిపై నమ్మకం కుదరడంతో ఐపీఓలు తక్కువ ధరకు వస్తున్నాయని ఒక్కసారిగా ఇన్ఫోనేటివ్ సొల్యూషన్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌ను రూ.45లక్షలు వెచ్చించి 1,69,604 షేర్లు తీసుకున్నాడు. వాటిని కొని, అమ్మిన తరువాత రూ.46 లక్షల లాభాలు చూపించారు. తరువాత మరో కంపెనీ షేర్స్ కొనుగోలు చేశాడు. తన ఖాతాలో స్క్రీన్‌పై రూ.1.35 కోట్ల లాభం కన్పిస్తోంది. వాటిని విత్ డ్రా చేసుకోవాలంటే 20శాతం కమీషన్ చెల్లించాలనే షరతు విధించారు.

దానిని కూడా బాధితుడు చెల్లించాడు. మరోసారి 30 శాతం ఇన్‌కంట్యాక్స్ చెల్లించాలంటూ సూచనలు చేయడంతో అందు లో సగం వరకు చెల్లించాడు.

అయినా డబ్బులు విత్‌డ్రా చేసుకునే వీలు లేకుం డా పోయింది. ఇలా రూ. 62,02,180 పెట్టుబడి పెట్టి మోసపోయాడు. అయితే ఇవన్నీ 28 లావాదేవీల్లో 28 బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్‌చేయడం గమనార్హం. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన వ్యాపారి కే109 బ్లింక్స్ వెల్త్ గైడెన్స్ వాట్సాప్ గ్రూప్‌లో చేరాడు. ఆ తరువాత అదే పేరుతో ఉన్న ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని స్టాక్స్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టాడు. మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టినప్పుడు లాభాలు చూపించారు.

30 శాతం డిస్కౌంట్‌లో షేర్స్ వస్తున్నాయంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా రూ. 55.25 లక్షలు పెట్టుబడి పెట్టించగా..రూ.2 లక్షలు లాభం ఇచ్చి మిగతా రూ. 53లక్షలు కొట్టేశారు. ఇం దులో 12 బ్యాంకు ఖాతాల్లో ఆ డబ్బు ను డిపాజిట్ చేయించారు.

ప్రైవేట్ ఉద్యోగం చేసే సరూర్‌నగర్‌కు చెందిన బాధితుడి వాట్సాప్‌కు హెచ్ఎస్‌బీసీ ట్రేడింగ్ ఏజెన్సీ పేరుతో వచ్చిన మెసేజ్‌కు స్పందించాడు. హెచ్ఎస్‌బీసీ పేరున్న సంస్థగా భావించి ఆ గ్రూప్‌లో చెప్పే విషయాలు వింటూ నేరగాళ్లు చూపించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ట్రేడింగ్ మొదలు పెట్టాడు. దఫ దఫాలుగా రూ.20.72 లక్షలు 13 బ్యాం కు ఖాతాల్లో వెచ్చించి మోసపోయాడు.

# రాష్ట్రంలో బీర్ల కొరత?

**హైదరాబాద్ :** వేసవి నేపథ్యంలో రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడింది. అందులో ముఖ్యంగా కింగ్‌పిషర్ బీర్లకొరత ఏర్పడడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఈ బీర్లను తెప్పించడానికి ఎక్సైజ్ శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రస్తుతం పలు మద్యం షాపుల్లో కింగ్‌పిషర్ బీర్లు నోస్టాక్ అని దర్శనమిస్తున్నాయి. మామూలుగా వేసవికి ముందే బీర్లకు సంబంధించి బఫర్ స్టాక్‌ను ఎక్సైజ్ శాఖ సిద్ధం చేసుకుంటుంది. రాష్ట్రంలోని 17 మద్యం డిపోల్లో వాటి సామర్థ్యాన్ని బట్టి కనీసం రెండు లక్షల బీర్లకు తక్కువ లేకుండా 25 నుంచి 30 లక్షల బీర్లను బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచుకుంటుంది. అయితే డిమాండ్‌ను బట్టి అబ్కారీ శాఖ అధికారులు మద్యం షాపులకు బీర్లను సరఫరా చేస్తుంటారు. అయితే, ఇందులో కింగ్‌పిషర్ బీర్లనే ఎక్కువ కావాలని మద్యం, బార్, పబ్ యజమానులు ఇండెంట్ పంపిస్తుండడంతో బ్రేవరేజేస్ కార్పొరేషన్ మాత్రం ఆచితూచి వాటిని ఆయా షాపులకు పంపిణీ చేస్తోంది. మాములు రోజుల్లో ప్రతిరోజు 20 లక్షలకు పైగా బీర్లు అమ్ముడుపోతుండగా, వేసవికాలంలో మాత్రం 30 నుంచి 40 లక్షల బీర్లు ప్రతిరోజు అమ్ముడవుతుంటాయని ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో 46.46 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా, సుమారుగా రూ.944.54 కోట్ల ఆదాయం ఆబ్కారీ శాఖకు వచ్చింది. దీంతోపాటు మే నెలలో (ఈ నెల 12వ తేదీ వరకు) సుమారుగా 20 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా సుమారుగా రూ.485 కోట్ల ఆదాయం వచ్చిందని ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. ఇక ఏప్రిల్ నెలలో 31.17 లక్షల కేసుల మద్యం విక్రయాలు జరగ్గా, రూ.2,327.79 కోట్ల ఆదాయం ఈ శాఖకు వచ్చింది.తేడాది ఏప్రిల్ నెలలో 50.14 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరగ్గా రూ.902.28 కోట్ల ఆదాయం ఆబ్కారీ శాఖకు వచ్చింది. దీంతోపాటు 30.6 లక్షల మద్యం కేసుల విక్రయం ద్వారా రూ.2,302.98 కోట్ల ఆదాయం ఆ శాఖకు సమకూరింది. ఇక గతేడాది మే నెలలో 49.19 లక్షల కేసుల బీర్లను విక్రయం ద్వారా రూ.873.87 కోట్ల ఆదాయం రాగా, 34.16 లక్షల మద్య కేసుల విక్రయం ద్వారా రూ.2,548.87 కోట్ల ఆదాయం వచ్చిందని ఆ శాఖ గణాంకాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో డిమాండ్‌కు తగ్గట్టుగా బీర్లు దొరక్కపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలను ఎక్సైజ్ శాఖ అన్వేషిస్తోంది. అయితే బ్రీవరీలకు మూడో షిఫ్ట్‌కు అనుమతి ఇచ్చి ఉత్పత్తిని పెంచడం లేదా డిమాండ్ అధికంగా ఉండే బ్రాండ్లను కర్ణాటక, గోవా, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం లాంటి చర్యలను ఎక్సైజ్ శాఖ చేపడుతోంది.

బీరు ప్రియులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్‌లలో ప్రధానంగా బడ్‌వైజర్, నాక్‌ఔట్, రాయల్ ఛాలెంజ్, కింగ్‌ఫిషర్, కార్లస్బెర్గ్, హైవార్డ్, టుబర్గ్, కరోనా తదితర రకాలు ఎక్కువ అమ్ముడు పోతుంటాయి. రాష్ట్రంలో ఆరు బ్రీవరీ కంపెనీలు ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు రెండు లక్షలు మేర బీర్లు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంది.%ప్రతి సంవత్సరం బీర్ల విక్రయింలో గ్రేటర్ హైదరాబాద్‌లోని షాపులే ముందంజలో ఉన్నాయి. 2018, 19 ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 498.69 లక్షల కేసుల బీర్లు అమ్ముడవ్వగా, 2019, 20 సంవత్సరంలో 492.26 లక్షల కేసులు, 2020, 21 సంవత్సరంలో 273.28 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. 2021-,22 సంవత్సరం ఒక్క ఏప్రిల్ నెలలో బీర్లు 26,12,694 కేసులు అమ్ముడుపోయాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2022-,23 సంవత్సరం జనవరి టు మార్చి నెల మధ్య 1,01,03,633 బీరు కేసులు అమ్ముడు కాగా, ఇక, ఏప్రిల్ టు జూన్ నెలలో 1,54,76,602 బీరు కేసులు, జూలై టు సెప్టెంబర్‌ల మధ్య 99,03,949 కేసులు, అక్టోబర్ టు డిసెంబర్ నెలాఖరు నాటికి 1,03,45,925 బీరు కేసులు అమ్ముడయ్యాయి.

# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు కనుగొనడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సిన్హా సమాధానమిస్తూ. న్యాయవ్యవస్థ ఆలోచన నిర్ణయాత్మకం, న్యాయనిర్ణేతగా ఉండాలని అన్నారు. 'మేము ప్లస్, మైనస్‌లు అన్నీ పరిశీలిస్తాం.ఆ తర్వాత హేతుబద్ధంగా అన్ని అంశాలను ఆలోచిస్తాం. అవన్నీ సరయిన నిర్ణయం తీసుకోవడానికి తోడ్పడతాయి' అని అన్నారు. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా 2024 ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి హెచ్ఆర్ ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయినఖన్నా తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు జడ్జిగా, నవంబర్ 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.

**నేడు కొత్త సిజెఐగా గవాయ్ ప్రమాణం**

కాగా భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బుధవారం(14న) బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సిజెఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీపరంగా తన తర్వాతి స్థానంలో ఉన్న గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఖన్నా గతంలో సిఫార్సు చేయగా కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలుకు పైగా సిజెఐ పదవిలో కొనసాగనున్న గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.

# వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు: కొండా సురేఖ

అని మంత్రి సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇందుకు అధికారులు సమాధానం ఇస్తూ అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నామని తెలిపారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సురేఖ సూచించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు(%టశీశీం%), పండ్లు దోసకాయ, పుచ్చకాయ వంటివి వాటికి ఆహారం అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పీసీసీఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేసిన కల్తీ మద్యం.. 17 మంది మృతి

సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మజితా బ్లాక్‌లో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుందన్నారు. ఆదివారంనాడు రాత్రి తమకు సమాచరం వచ్చిందని, ద్యం తాగి 5 గ్రామాలకు చెందిన ప్రజలు అస్వస్థతకు గురైనట్లు తెలిసిందన్నారు. వెంటనే వైద్య బృందాలను గ్రామాలకు పంపి, చికిత్సకు ఉపక్రమించామన్నారు. మెడికల్ టీమ్స్ బాధిత గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఆరోగ్యం గురించి విచారిస్తున్నాయని తెలిపారు. అనారోగ్య లక్షణాలు ఉన్నా లేకపోయినా.. మద్యం తాగిన వారిని ఆస్పత్రికి తీసుకెళుతున్నట్లు వివరించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందిస్తోందన్నారు.

పరిస్థతి విషమంగా ఉన్న ఆరుగురిని రక్షించడానికి డాక్టర్లు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. మద్యం తాగి 17 మంది చనిపోయిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధ్యలను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమన్నారు. అమాయకుల ప్రాణాలను బలిపెట్టిన వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షిస్తామని ఆయన 'ఎక్స్' ద్వారా స్పష్టం చేశారు. మరోవైపు కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో ఆప్ ప్రభుత్వంపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. లిక్కర్ మాఫియాను నియంత్రించడంలో మాన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించాయి. కల్తీ మద్యం తయారీదారులు భారీ ఎత్తున మిథనాల్ ఆర్డర్ చేసినట్లు విచారణ తేలిందని పోలీసులు వెల్లడించారు. పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# ధాన్య రాశులపై రైతన్నల ఆత్మహత్యలు.. అందాల రాశుల వీక్షణంలో రేవంత్

సీఎం అసెంబ్లీ సాక్షిగా చెప్పారని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ, క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఓ రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్నారు.. నిన్న మహబూబాబాద్ జిల్లాల్లో కిషన్ అనే రైతు చనిపోయారు.. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఎండ దెబ్బతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి సహజ మరణాలు కావు.. ప్రభుత్వం చేసిన హత్యలు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సీఎం సెక్రటేరియట్ ముఖం చూడట్లేదు.. ఉంటే జూబ్లీహిల్స్ పాలస్ లో.. లేకుంటే కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వెళ్లి అందాల పోటీలపై రివ్యూ చేస్తున్నారు.. ఈ సీఎంకు అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద ఎందుకు లేదు అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.

సత్యమేవ జయతే
బుధవారం 14 మే 2025

## ఏసుక్రీస్తు జీవిత చరిత్ర వీధి నాటక ప్రదర్శనను వీక్షించిన డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబిమనూర్‌మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో గత వారం రోజుల నుండి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహిస్తున్నటువంటి ఏసుక్రీస్తు జీవిత చరిత్ర వీధి నాటక ప్రదర్శనను వీక్షించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు బోరంచ గ్రామ పెద్దలు మరియు నాటక ప్రదర్శన బృందం తదితరులు పాల్గొన్నారు

## హత్యా కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు

### - జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి.



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా,,2014 డిసెంబరు 5న కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %ౖ% సెషన్స్ జడ్జి డా. సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి తెలిపారు.

ఇట్టి కేసు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఇందోల్ గ్రామానికి చెందిన బాసుపల్లి పెంటప్పా (ఫిర్యాదుదారుడు)1 మరియు తన తమ్ముడు బాసుపల్లి హన్మంతు (మృతుడు)కు తమ పాలివారైన బాసుపల్లి అంజిలప్ప కుటుంబంతో తరచూ ఘర్షణలు జరిగేవి. 2014 డిసెంబరు 4వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో హన్మంతు తన ఇంటికి వెళ్లే క్రమంలో బాసుపల్లి అంజిలప్ప పాత గొడవలు మనసులో పెట్టుకొని గొడవకు దిగాడు. ఆ సమయంలో అంజిలప్ప కుమారులు ఏ1 శ్రీనివాస్, ఏ2 పాండు అక్కడికి వచ్చి హన్మంతును దాడి చేయగా ం పాండు పట్టుకొని, శ్రీనివాస్ కట్టెతో తలపై, అంజిలప్ప రాయితో తలపై దెబ్బతీసిన ఫలితంగా హన్మంతు అక్కడికక్కడే మృతి చెందాడు అని ఫిర్యాదు రాగ

ఈ ఘటనపై అప్పటి ఎస్ఐ ఆర్. రమేష్ గారు క్రైం నం.150/2014గా ఐపీసీ సెక్షన్లు 148, 302, 326, 324, 201, 109 ప్రకారం కేసు నమోదు చేశారు. అప్పటి కరణ్‌కోట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. శివ శంకర్ గారు దర్యాప్తు నిర్వహించి, గౌరవ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. వాదోపవాదనలు విన్న గౌరవ న్యాయమూర్తి ఈ రోజు నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ఈ కేసులో న్యాయసేవ అందించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నారాయణ గౌడ్, వి. రవి కుమార్, పి. సుధాకర్ రెడ్డి లు, దర్యాప్తు నిర్వహించిన అప్పటి ఎస్సై ఆర్. రమేష్, ఇన్‌స్పెక్టర్ కె. శివ శంకర్, ప్రస్తుత ధరూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. రఘు రాములు, ఎస్సై ఎం.ఏ. గఫ్ఫార్, సి డి ఓ లు మహేశ్వర్ రెడ్డి, బ్రీఫింగ్ అధికారి బి. వీరన్నలు సమిష్టిగా కృషి చేశారు.

ఈ కేసులో శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అభినందించారు.

## పురాతన కళలను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి.





..సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 07 గుడుపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వీధి నాటక ప్రదర్శన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ నాయకులు బంధయ్య, రామకృష్ణ రెడ్డి, జమీల్,తదితరులు పాల్గొన్నారులి

# దేశ భక్తి ని ప్రోత్సహించాలి.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..దేశభక్తిని ప్రోత్సహించే ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో భాగంగా మేము సైతం అనే నినాదంతో వికారాబాద్ జిల్లా కేంద్రంలో అశ్రునివాలి యాత్ర ఘనంగా నిర్వహించబడింది. ఈ యాత్ర జిల్లా ప్రజల్లో దేశభక్తిని నింపింది.ఆలంపల్లి నుండి ప్రారంభమైన ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది. జెండాలతో, దేశభక్తి నినాదాలతో మార్మోగింది ఈ కార్యక్రమం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు, యువత, ప్రముఖులు, రాజకీయ నాయకులుఅందరూ కలిసి దేశం కోసం తమ సంఘీభావాన్ని ప్రకటించారు.విద్యార్థులు, ఎక్స్ సర్వీస్ మ్యాన్‌లు, డాక్టర్లు, ఉద్యోగులు ఇలా వయస్సు, వృత్తి, విభాగాలకతీతంగా ప్రజలు పాల్గొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ సహా వివిధ పార్టీల నాయకులు భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి దేశం కోసం ఒకే గళంతో నడిచారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, అందరూ కూడా మేము సైతం దేశానికి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధం అనే ఉద్వేగభరితమైన సందేశాన్ని సమాజానికి చాటిచెప్పారు. దేశ రక్షణ కోసం పోరాడిన వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవకు ఘన నివాళు లు అర్పించారు.పార్లమెంటు ఎన్నికల వేళ కూడా దేశభక్తి అనే విలువను ముందుంచే ఈ కార్యక్రమం, ప్రజల్లో మంచి స్పందనను




రేకెత్తించింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు 'జై హింద్, జై భారత ,వందే మాతరం' వంటి నినాదాలతో దేశభక్తితో మార్మోగిన ర్యాలీ పార్టీల కతీతంగా సాగిన ఈ చైతన్యయాత్ర, దేశానికి ప్రజల మద్దతు ఎంత గాఢంగా ఉందో చాటి చెప్పిందన చూడొచ్చు.

## ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలని అడిగినందుకు మహిళా సంఘాల నాయకుల హౌస్ అరెస్టుల తో నిర్బంధించడం అప్రజాస్వామికం ప్రగతిశీల మహిళా సంఘం

ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలని అడిగినందుకు మహిళా సంఘాల నాయకుల హౌస్ అరెస్టుల తో నిర్బంధించడం అప్రజాస్వామికం ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల యొక్క అంగరంగా ప్రదర్శన ప్రపంచస్థాయి పోటీలను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడానికి చేసిన ఏర్పాట్లను ఉపసంహరించుకోవాలని మహిళల ఆత్మగౌరవాణి కించపరిచేరకంగా ప్రపంచ సుందరి అందాల పోటీలు ఉంటాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా ఉండేటటువంటి ఈ పోటీలను



ఇక్కడ నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తూ ఆర్థికంగా దివాల తీస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడానికే ఇబ్బందిగా ఉందని చెప్తూ ప్రపంచ సుందరి అందాల పోటీలకు 300 కోట్లు రూపాయలు ఖర్చు చేయడం సరైనది కాదని కోరుతూ ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు సంధ్యతోపాటు ఐద్వా నాయకురాలు మల్లు లక్ష్మి మరియు ఇతర జిల్లాలలో నాయకులను ఇళ్లలోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేయడం తెలంగాణ రాష్ట్రంలో అప్రాజస్వామిక చర్యగా భావిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు...

# గోదామును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సత్యమేవజయతేబిమనూర్‌రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలి. మనూర్ మండల కేంద్రంలోని గోదామును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి సందర్శించారు వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసే సమయంలో రెండు నుంచి ఐదు కిలోల వరకు ఎక్కువగా వేసి చూపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదు అని రైతులు కష్టపడి పండించిన పంటని అంత ఎక్కువగా తూకం చేసి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలిపారు. రైతుల ధాన్యాన్ని సరిగా తూకం వేసి ప్రతి గింజను కొనుగోలు చేసి వారికి సకాలంలో డబ్బులు అందించాలని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక తూకం వేసిన ధాన్యాన్ని గోదాంలోనే ఉంచి గోదాం నిండిపోయింది అని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతుల చేతికి వచ్చిన పంటని గోదాము దగ్గర నిల్వ ఉంచగా వర్షం పడి దాన్యం తడసిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని తడిసిన ధాన్యాన్ని కూడా మీరు కొనుగోలు



చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్,మాజీ జెడ్పిటిసి నాగేందర్,మాజీ ఎంపిటిసి ముజామిల్, నాయకులు మన్నాన్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపాసంహరించుకోవాలని ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి.

### నర్సాపూర్ లో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించిన సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరజు.

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో సమ్మె గోడ పత్రిక ఆవిష్కరించి వారు మాట్లాడుతూ, కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2025-2026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనాథలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని మండిపడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్య సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని, ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా %ూఖవీ% సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో




తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మెను సమాయత్త%శీ% కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల లను 5 శాతం ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70 శాతం ఆదాయం పోగుపడగా, 50% ప్రజల వద్ద కేవలం 3 శాతం మాత్రమే ఉండి రోజు గడవడమే కష్టంగా మారిందని అన్నారు. పేదరికం 17% నీకి పెరిగిందన్నారు. పెరిగిన ద్రవ్యోల్బణం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు కార్మిక, పేద ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాలు తర్వాత కూడా కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ముప్పు వాటిల్లిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ మండిపడ్డారు. 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు. సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించేసిందని, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. చట్టాలు అమలు చేయని యజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగం మార్చడం స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించకుండా వేట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని అన్నారు. ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మెలేని పరిస్థితిలను ఈ కోడ్ ల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అందుకే నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని గుర్తుచేశారు. నేపథ్యంలో 2025 మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హన్మంత్, ఖదీర్, శ్రీనివాస్, ప్రభాకర్, సుధాకర్, రవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## నెమిలే క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ

సత్యమేవ జయతే - యదాద్రి భువనగిరి యదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నెమిలే క్రాస్ రోడ్ వద్ద మంగళవారం యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపే వారి హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. వాహనాలకు పెండింగ్ చాలాన్లను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా, పత్రాలు లేని వాహనదారులకు చాలాన్లు విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి, విజయ, నవీన్‌కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

# పది కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్





సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా.. మోమిన్ పేట్ మండలం లో రూ. 10 కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన లలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు,. ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు.. గ్రామాల వారిగా కార్యక్రమాల వివరాలు రాళ్ళ గుడుపల్లి నుండి సుధోడ్క తాండా మీదుగా గుట్టమీది తాండా వరకు రూ. 2.40 కోట్ల గిరిజన అభివృద్ధి నిధులతో వేసిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవం

రాళ్ళ గుడపల్లి లో 15 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

లచ్చు నాయక్ తాండాలో రూ. 20 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

మొమిన్ పేట్ లో ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి భూమి పూజ.

మోమిన్ పేట లో రూ. 1.05 కోట్ల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

బిక్కరెడ్డి గూడెం లో రూ. 3 కోట్ల విలువ గల బీటీ రోడ్డు శంఖు స్థాపన కార్యక్రమం

రూ. 16.85 లక్షలతో మల్లారెడ్డి గూడ మొండి కట్ట వాడుక మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు

వేల్చాల్ లో రూ 55 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

దుర్గం చెరువు లో రూ. 50 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

మొరంగపల్లి లో రూ. 45 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

ఇజ్రా చిట్టెంపల్లి లో 30 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

కేసారంలో రూ. 30 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

ఎన్కేపల్లి లో 45 లక్షల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.

ఈసందర్భంగా గ్రామ ప్రజలతో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిధులను మంజూరు చేయిస్తున్నాను.

గత ప్రభుత్వం పదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. ప్రభుత్వ నిధులు రాలేదు. నియోజకవర్గంలో రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, గ్రామాలలో వసతులు వేటిని కూడా పట్టించుకోలేదు. హైదరాబాద్ దగ్గరగా ఉన్నా ఒక్క పరిశ్రమ రాలేదు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకూ వెళ్ళే రోడ్లు అద్వాన్నంగా తయారయ్యాయి. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రజా ప్రభుత్వం వచ్చాక గత ఏడాది లోనే వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం 600 కోట్ల నిధులను మంజూరు చేయించాను. పనులు జరుగుతున్నాయి. మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రీయల్ పార్కు అభివృద్ధి కోసం 45 కోట్లు రూపాయల నిధులను మంజూరు చేయించాను.

వికారాబాద్ నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేయడానికి నిధులను మంజూరు చేయిస్తున్నాను. కోట్ పల్లి రిజర్వాయర్ ను 90 కోట్లతో అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు అయ్యాయి.

స్వంత ఇల్లు లేని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తాను.

ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయి.

దేశ చరిత్రలో మొదటి సారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారు.

పేదలు కడుపు నిండా తృప్తిగా అన్నం తినాలనే మంచి ఆశయంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు.

అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు అవుతాయి.

యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి అందరం అండగా ఉండాలని అందరిని కోరుతున్నాను.

# వేసవి సెలవుల్లో అక్రమంగా విద్యా సంస్థలు వేసవి తరగతుల పేరుతో కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు తీసుకుంటున్న యాజమాన్యాలపై విద్యా శాఖ చర్యలు తీసుకుని. స్కూల్స్.కాలేజ్ లను సీజ్ చేయాలి. అరెస్టు చేసి జైలుకు తరలించాలి.

### - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : వేసవి సెలవుల్లో ప్రైవేట్ స్కూల్స్. ఇంటర్ కాలేజీలో స్పెషల్ వేసవి తరగతుల పేరుతో అక్రమంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్స్. కాలేజీ యాజమాన్యంపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖ నుండి ఎలాంటి నోటిఫికేషన్ జారీ కాకముందే అడ్మిషన్లు తీసుకుంటున్నారు విద్యాశాఖ అధికారులు అవినీతి మత్తులో ఉన్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం విచారణ జరిపి ప్రైవేట్ స్కూల్స్. కాలేజ్ యాజమాన్యాలపై మానవ హక్కుల ఉల్లంఘన క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపియాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి సెలవుల్లో విద్యా సంస్థలను నడిపిస్తున్న వారిని




అరెస్టు చేసి జైల్లో వేయాలి.విద్యా సంస్థలను సీజ్ చేయాలి అని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకపోతే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# మహిళల సమస్యల పరిష్కారానికే సఖీ సెంటర్ల నిర్వహణ.. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల : మహిళల సమస్యల పరిష్కారానికి సఖీ సెంటర్లు పనిచేస్తున్నాయని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సఖీ సెంటర్ ను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సఖీ సెంటర్ ను పరిశీలించి అక్కడ ఉన్న మహిళలతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ%ఔ% దేశవ్యాప్తంగా సఖీ సెంటర్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో నేషనల్ ఉమెన్స్ కమిషనర్ ఆదేశాల మేరకు సఖీ సెంటర్ ను పరిశీలించినట్లు తెలిపారు.

మహిళలకు ఏ అర్ధరాత్రి సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ తో సఖీ సెంటర్ స్పందిస్తుందని పేర్కొన్నారు మహిళల సమస్యల పరిష్కారానికి సెంటర్ బ్రహ్మాండంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సఖై సెంటర్లు సక్సెస్ ఫుల్ గా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో ఇండస్ట్రియల్ కారిడార్ కు రైతుల సమ్మతి



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : తమ గ్రామ శివారు లో ప్రభుత్వం తలపెట్టిన ఇండస్ట్రియల్ కారిడారు ఏర్పాటు కు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో రత్నాపూర్ గ్రామానికి సంబంధించిన రైతులు మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి తమ గ్రామం లో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ కారిడార్ నెలకొలపాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు ఈ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వారికి తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం, రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రత్నాపూర్ గ్రామ రామగిరి మండల మహిళాలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతానికి డెవలప్ చేస్తానని మంత్రి గంట పదంగా వారికి చెప్పారని తెలిసింది.

రత్నాపుర్ రైతులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన వారిలో రైతులు కొంద్రు అంజన్న కొడాలి సది, ధర్మల వెంకటేష్, కండె పోషం, కెక్కర్ల శ్రీనివాస్ దాసరి రామచందర్, తొట్ల రాయమల్లు యాదవ్, కండె గట్టయ్య, మన్నాల రవీందర్, మన్నాల రాజు, దాసరి సురేష్, గొర్రె కొమురయ్య యాదవ్, బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం, మన్నల లాలు, మన్నల శ్రీనివాస్, సాయి సంజయ్ వర్మ, రావికంటి అరవింద్, పలువురు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# భారతదేశంలో సామాజిక న్యాయానికి ఇప్పటికీ ఎప్పటికీ ది కూచి కాంగ్రెస్ పార్టీ. నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..మొట్టమొదటి సారిగా బ్రిటిష్ పాలకుల వివక్ష నుండి స్వతంత్రం కోసం పాణాల అర్పించిన యోధులు బ్రిటిష్ పాలకుల ను తరిమి కొట్టి దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది ఆనాటి నుండి భారతదేశంలో ఉన్న ప్రజల కోసం హరియాశలు శ్రమించి దేశాన్ని ఒక క్రమంగా పద్ధతిలో అన్నిటిలో అభివృద్ధిలో ముందుకు ప్రయాణం చేసింది భారత కాంగ్రెస్ పార్టీ నే కానీ నేటి బీజేపీ పాలనలో మన భారతదేశం ఎటు ప్రయాణం చేస్తుందో ఎవరికి అర్థం కావడం లేదు . ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటినీ కార్పొరేట్ కంపెనీల కు తాకట్టు పెడుతుంది బీజేపీ ప్రభుత్వం వచ్చి నేటికీ ఒక సంవత్సరము పూర్తయింది కానీ140 కోట్ల మంది భారతీయులు నమ్మకం కోల్పోయింది బీజేపీ పాలనలో ఈ రోజు కు మణిపూర్ రాష్ట్రంలో ఇంకా చాలా రాష్ట్రాల్లో పేదలు మరింత నిరుపేదలుగా నే జీవిస్తున్నారు దేశ ప్రజలు సంపద అంతా సంపన్నుల కార్పొరేట్ కంపెనీలో బంది అయింది ఆయన అన్నారు

# బైకును ఢీకొన్న కారు ఇద్దరికీ తీవ్ర గాయాలు





సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి కౌడిపల్లి మండలంలో వెంకట్రావు పేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నిద్ర మత్తులో జాగ్రత్తలు కారు నడిపిన డ్రైవర్ వేణుమాధవ్ ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టాడు. ప్రమాదంలో బైకుపై ఉన్న రమేష్. లక్ష్మణ్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. మరో కారులో ఉన్న వారు. వీడియో తీయడంతో ప్రమాద దృశ్యాలు వైరల్ గా మారాయి.

# చెట్టును బైక్ ఢీకొని వ్యక్తి మృతి





సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి చెట్టును బైక్ ఢీకొని ఎక్కి మృతి చెందిన సంఘన కౌడిపల్లి మండలం లో జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ హనుమాన్ టెంపుల్ సమీపంలో వేగంగా వచ్చిన బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న కుర్మా కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై మరింత సమాచారం తెలియాల్సింది.

సత్యమేవ జయతే

బుధవారం 14 మే 2025

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన ఏఎంసీ ఛైర్మన్లు - రైతులకు ఇబ్బందులు కలుగ కుండా చూడండి











సత్యమేవ జయతే – ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట : రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఏఎంసి ఛైర్మన్లను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు,

బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ బాయి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి రాణి నర్సింలు, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి లు కలిసి మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రుల క్వాటర్లో మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ మార్కెట్ కమిటీ పరిధిలలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు ఇప్పించాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా మంత్రిని కలవడానికి వెళ్ళిన ఛైర్మన్లను మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాలువాలు కప్పి సన్మానించారు, మార్కెట్ కమిటీ పరిధిలో వరి ధాన్యం కేంద్రాల్లో వరి ధాన్యాన్ని తూకాలు వెసి వెంటది వెంట తమకు కేటాయించిన రైస్ మిల్లులకు పంపించే ఏర్పాట్లు పర్యవేక్షించి పూర్తి చేయాలని ఛైర్మన్ లకు సూచించారు, ఈ సందర్భంగా అక్కడే ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలను ఛైర్మన్లు కలిసి వివిధ సమస్యలను వారు విన్నవించారు, వారి వెంట డైరెక్టర్ మహామ్మద్ ఖాజా , కాంగ్రెస్ నాయకులు షకీల్ ఉన్నారు,

## ఖిలా వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి లో మంగళవారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం సందర్భంగా స్వామివారిని స్థానిక బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం సింగిల్ విండో ఛైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, పార్టీ నాయకులు పాకాల రాజయ్య గౌడ్, మిట్ట తిరుపతి, బెల్లాల లక్ష్మణ్ ప్రసాద్, దాడి సదయ్య, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణుగోపాల్, రెడపాక శ్రీనివాస్, అడువాల రవి, అపర్ణ, మమత తదితరులు పాల్గొన్నారు.

## నేరేడిగొండలో పిల్లల పార్కును ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : చిన్ననాటి నుండి వ్యాయామ లక్షణం అలవర్చుకోవడం ఉత్తమ లక్షణమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం నేరేడిగొండ పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా చిన్నపిల్లల పార్కును అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్తో కలిసి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో నివసించే పిల్లలు, బయటి విద్యార్థులు ఈ చిల్డ్రన్ పార్కులో ప్రతిరోజు ఆటలు ఆడుతూ, వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం ఎస్పీ పిల్లలతో సంభాషిస్తూ విద్యపై ఆసక్తిని పెంపొందించుకుంటూ ఆటలను సైతం ఆడుతూ జీవితాన్ని సంతోషంగా గుడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ భీమేష్, ఎస్ఐ ఎల్ శ్రీకాంత్, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి : కలెక్టర్ రాజర్షి షా



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : రైతులు పంటల సాగులో భాగంగా ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని, మోతాదుకు మించి వాడకూడదు అని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన, పురుగు మందులను విచక్షణ రహితంగా వాడకూడదన్నారు.నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంట వైవిధ్యాన్ని పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని, విత్తన రసీదులను భద్రపరచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రైతులు పంటల సాగులో భాగంగా సమస్యలు వచ్చినప్పుడు వ్యవసపాయ శాఖఅధికారులతో పాటు శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సలహాలు సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహన్, కె.వికె శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్, డాక్టర్ డి మోహన్ దాస్ పాల్ పాల్గొన్నారు.

## సిరిసిల్లలో రోడ్డెక్కిన రైతన్న.. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటా పెడతలేరని ధర్నా



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో రైతులు రోడ్డెక్కారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్లక్ష్య వైఖరితోపాటు ధాన్యం కాంటా వేస్తలేరని ఆందోళన చేశారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని సిరిసిల్ల- సిద్దిపేట రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సన్న వడ్లు పూర్తిగా కొనుగోలు చేయలేదని, కాంటా పెట్టిన సన్న వడ్లను కూడా వదిలేశారన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి తీసుకెళ్లిన వడ్లను కేటాయించిన రైస్ మిల్లు అన్లోడింగ్ చేయలేదని, కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్లను తీసుకపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన సన్నవాడ్లకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని పేర్కొన్నారు. కనీసం ఆన్లైన్లో ఎంట్రీ కూడా చేయలేదని, ఎప్పుడు డబ్బులు ఇస్తారని ఫైర్ అయ్యారు. అన్ని మండలాల్లో సన్న వడ్లు కొనుగోలు చేసిన అధికారులు, ఒక తంగళ్లపల్లి మండలంలోని సన్న వడ్లను ఎందుకు పెండింగ్ పెడుతున్నారని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు కేంద్రంలో ధాన్యము కొనుగోలు చేసి, ఆ మొత్తానికి ఖాతాలో నగదు వేయాలని డిమాండ్ చేశారు.

అధికారులు కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో జిల్లెళ్ళ, నెరెల్ల రైతులు పాల్గొన్నారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు మాట్ల మధు, చెన్నమనేని వెంకట్రావు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, అబ్బా డి తిరుపతి రెడ్డి, సతీష్ రెడ్డి తో పాటు పార్టీ నేతలు రైతులతో కలిసి ఆందోళన చేశారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు.. 3 కిలోల గంజాయి స్వాధీనం




సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని రెండు చోట్ల ఎన్ఫోర్స్మెంట్ టీం దాడులు నిర్వహించినట్లు ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేష్ తెలిపారు. వేల్పూర్ మండల కేంద్రంలో మంగళవారం దాడి నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న యాళ్ల రిశ్వాంత్ అనే యువకున్ని అదుపులోకి తీసుకొని అతడి వద్ద నుండి గ్రా.750 గంజాయి, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎ ె ల ్ల డ ి ం చ ా ం ్ ి . అనంతరం ఆర్మూర్ పట్టణంలో సౌదాలు నిర్వహించగా అక్కడ షేక్ సమీర్, షేక్ కలీం అనే ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 2 ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు. రెండు చోట్ల నిర్వహించిన దాడుల్లో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం 3.050 కిలోల ఎండు గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ నరసింహ చారి, సిబ్బంది భూమన్న, గంగారాం, విష్ణు, సాయికుమార్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : పెద్దబోయిన సతీశ్



సత్యమేవ జయతే – కొత్తగూడెం కొత్తగూడెం : ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ రీజియన్ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.గోపాలరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు నాయకులు మంగళవారం దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ను వివిధ కార్మిక అడ్డాల్లో ఆవిష్కరించి మాట్లాడారు.ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొనాలని కోరారు. దేశంలో బీజేపీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు.బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకులు తదితర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, చంద్రకళ, సంధ్య, పోశం, దేవి, గంగ, మంగ, భగవాన్, జవహర్లాల్, సునీత, విజయ్, శిరీష, నరసమ్మ, రమణ పాల్గొన్నారు.

## చంద్రుగొండలో హరితహారం చెట్లు నరికివేత



సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న హరితహారం చెట్లను నరికివేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో చెట్లు నరికివేశారు. చంద్రుగొండ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన విద్యుత్ లైన్ కింద ఉన్న హరితహారం చెట్లను పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయ లోపంతో ఇటీవల నరికి వేశారు. ఐదారేండ్ల పాటు ప్రభుత్వ ఖర్చుతో పెంచిన హరితహారం మొక్కలు నేడు చెట్లుగా మారిన సమయంలో ముందస్తు అవగాహన లేక నరికించి వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా జాతీయ రహదారి వెంబడి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటిని పెంచారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటితే, విద్యుత్కు అంతరాయం పేరుతో విద్యుత్ శాఖ అధికారులు చెట్లను నరికేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హరితహారం చెట్లు నరికివేయకుండా చూడాలని కోరుతున్నారు.

# గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి : వెంకట్రాములు




సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : కార్మిక, కర్షక సంఘటిత, అసంఘటిత కార్మికుల డిమాండ్ల సాధనకై మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం శివనగర్ లోని తమ్మెరభవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ దేశంలో రైతులు, కూలీల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం, ఉపాధి కూలీలకు 200 రోజుల పని, రూ.700కూలీ, పట్టణాలలో ఉపాధి హామీ పనుల కల్పన, రైతు పంటలకు గిట్టుబాటు ధరల కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. 4 లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం 26 వేలు, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు స్వస్తి పలకాలని ఉద్యోగ భద్రత తదితర డిమాండ్స్ సాధనకై జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఐక్యతా శక్తిని ప్రధర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపల్లి రమేష్, సిలువేరు విజయ, బి.సాయిలు, వేముల బాబు, వి.ఎల్లయ్య, సాంబలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : జెర్రిపోతుల ధనుంజయ




సత్యమేవ జయతే - మునుగోడు

మునుగోడు : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ మే 20న కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు జెర్రిపోతుల ధనుంజయ పిలుపునిచ్చారు.

మంగళవారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె గోడ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నట్లు తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి సరుకుల రవాణాలో కార్మికులు కీలక భూమిక పోషిస్తున్నట్లు చెప్పారు.

ఇంత చాకిరి చేస్తున్నా హమాలీలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. కార్మిక వర్గానికి స్వాతంత్ర్యానికి ముందు తర్వాత పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో తమకున్న మందబలంతో ఆమోదింప చేస్తుందని దుయ్యబట్టారు.

ఈ కోడ్స్ అమలైతే కార్మిక హక్కులన్నీ హరించిపోతాయని, రెండు సంవత్సరాలకు ఒకసారి యజమానులతో భేరసారాలు ఆడి హమాలీల కూలి రేట్లు పెంచుకునే సాంప్రదాయం లేకుండా పోతుందన్నారు. అలాగే సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా సమ్మె చేసే హక్కు, ఉమ్మడి భేరసారాల హక్కులు లేకుండా పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం నాయకులు బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సాయం కృష్ణయ్య, శేఖర్, నాగేశ్, నాగరాజు, చిరంజీవి, ఆకాశ్, లింగస్వామి, అశోక్ పాల్గొన్నారు.

# విద్యుత్ అభివృద్ధి పనుల్లో మునుగోడును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోండి : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



సత్యమేవ జయతే - మునుగోడు

మునుగోడు : విద్యుత్ సమస్యల పరిష్కారంలో మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్‌సీపీడీసీఎల్ సీఎండీ ముషారఫ్‌ను కోరారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను ముఖ్య నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సీఎండీ ముషారఫ్‌ను కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో ఓల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల తొలగింపు సమస్యలను సీఎండీ ముషారఫ్ అలాగే యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న సీఎండీ ముషారఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి, నల్లగొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు.

నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంట్ ఇచ్చే విధంగా రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని, ఆ సంస్కరణలు మొదట మునుగోడు నియోజకవర్గం నుండే మొదలుపెట్టాలని, మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సీఎండీని ఎమ్మెల్యే కోరారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరెంట్ సమస్యలు పరిష్కరించడానికి రూ.34 కోట్లు అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో ఈ నిధులు మంజూరు చేయాలని సీఎండీకి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజలను వేధించి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలు తన దృష్టికి వచ్చాయని, దీనివల్ల ప్రజా ప్రతినిధులుగా తమకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. దయచేసి ఎవరైతే అవినీతి పాల్పడుతున్నారో వారిపైన కఠిన చర్యలు తీసుకుని స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎండీని కోరారు.

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. మునుగోడు పైన ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. వ్యవసాయ పొలాల మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్పిస్తామని, వాటి ఎత్తు కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రికల్చర్ డీపీఆర్ లకు ఏబీ స్విచ్‌లు మొత్తం పెంచుతామని, మే నుండి జూన్ మధ్యలో ఏబీ స్విచ్‌లు మొత్తం రిపేర్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను సీఎండీ ఆదేశించారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ



సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : స్థానిక ప్రభుత్వ అతిథిగృహం, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు సిగ్నల్స్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు తొలగి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని ఎస్పీ ఆధ్వర్యంలో సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రద్దీని అధిగమించి ప్రజలు, వాహనదారులకు సురక్షిత ప్రయాణం కోసం పట్టణంలోని ప్రభుత్వ ఐబీ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా ప్రధానకూడళ్లలో ఆధునిక సాంకేతికతతో ట్రాఫిక్ సిగ్నల్సను ఏర్పాటు చేశామన్నారు.

వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినా, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేస్తే జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి, డీఎస్పీ సత్తయ్యగౌడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌తో పోలీసు అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ




సత్యమేవ జయతే - మిర్యాలగూడ

మిర్యాలగూడ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ కోరారు. మంగళవారం వేర్‌హౌజ్ కార్మికుల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల హక్కులను కాల రాసేందుకు కేంద్ర ప్రభుత్వం పాత కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలన్నారు. 20న సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు బీఎం.నాయుడు, హమాలీ కార్మిక నాయకులు అంజల్ రావు, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రామ్ నాయక్, సైదులు, అంజయ్య, కృష్ణ, వజ్రం పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరీమణుల యాదాద్రి పర్యటనకు ఏర్పాట్లు



సత్యమేవ జయతే - యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకునేందుకు ఈ నెల 15న (గురువారం) మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు రానున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు వారు స్వామివారిని దర్శించుకోనున్నట్లు వెల్లడించారు. మంగళవారం యాదగిరిగుట్ట ఆలయ ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులతో సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు రాకుండా చ ే ా డ ా ల న ా ్ ం ే ు . అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ సుందరీమణులు కొండపైన వీవీఐపీ అతిథి గృహం నుంచి అఖండ దీపారాధనలో పాల్గొని, తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం ఉంటుందని తెలిపారు. దేవస్థాన టూరిజానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ప్రపంచ సుందరీమణుల పర్యటనతో యాదగిరిగుట్ట ఆలయం ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఈఓ వెంకటరావు, డీఈఓ దోర్బల భాస్కరశర్మ, ఈఈలు వూడెపు రామారావు, దయాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి తాసీల్దార్ దేశ్యా పాల్గొన్నారు.

# జీతాల కోసం ఆర్డీవో ఆఫీస్ ఎదుట మున్సిపల్ వాటర్ సప్లయి కార్మికుల ధర్నా




సత్యమేవ జయతే - జహీరాబాద్

జహీరాబాద్ : మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో విసుగు చెందిన మున్సిపల్ వాటర్ సప్లయి కార్మికులు ఆందోళన బాటపట్టారు. జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు వాటర్ సప్లయి కార్మికులు మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐటియూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ మునిసిపల్ స్టాఫ్ %డ% కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.నర్సిములు మాట్లాడుతూ మునిసిపల్ వాటర్ సప్లయి కార్మికులకు మూడవ నెల కావస్తున్నా ఇంతవరకు జీతాలు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం సరైంది కాదన్నారు.అధికారులు కార్మికులకు రెండు నెలల జీతాలు ఇవ్వక పోవడంతో ఇంటి అద్దెలు కట్టలేని స్థితిలో ఉన్నారని, నెల నెల రేషన్ షాపులో సరుకులు తెచ్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బందికి జీతం వేసి పది రోజులు కావస్తున్నా వాటర్ సప్లయి వారికి జీతం ఎందుకు వెయ్యడం లేదో అధికారులు చెప్పాలని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని లేదంటే విధులు బహిష్కరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి, నర్సిములు, సురేష్, గౌస్, సిద్దు, కృష్ణ, సలీమ్, బాబులు,వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## మే 31 వరకు.. ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు మరోసారి పొడిగింపు




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్ఆర్ఎస్‌పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది.

సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. అయితే 5.19 లక్షల మంది మాత్రమే ఏప్రిల్ 30 నాటికి చెల్లింపులు పూర్తి చేశారు. ఈ పథకం ద్వారా రూ.20,000 కోట్ల ఆదాయాన్ని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటివరకు రూ.1,863 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది. ఈ నేపథ్యంలో మరింత మంది దరఖాస్తుదారులకు అవకాశం కల్పించేందుకు గడువును జూన్ వరకు పొడిగించే యోచనలో ఉన్నది.

## డ్రగ్స్ మహమ్మరిని సమాజం నుంచి శాశ్వతంగా తరిమికొడదాం..




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు వారిని ఓ కంట కనిపెడుతూ ఉండాలని యూసుఫ్‌గూడా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. డ్రగ్స్ మహమ్మరిని సమాజం నుంచి శాశ్వతంగా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ , హైదరాబాద్ సిటీ పోలీస్ సమ్యుక్తాధ్వర్యంలో డ్రగ్స్ అవేర్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. తలిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పరిశీలిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా, మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యూసీడీ, డీపీఓ వెంకట కిషన్ రావు, హెచ్‌సీఎస్సీ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, వలంటీర్లు రవి శంకర్, శిరీష రెడ్డి, క్యూర్ ట్రైనర్లు ఎస్.సుధాకర్, మధుసూదన్ రెడ్డి, మహిళా సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మురుగు పరుగులు.. ప్రేమ్ నగర్ బీ బ్లాక్‌ను పట్టించుకునే వారు కరువు!

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జీహెచ్ఎంసీలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న కాలనీలలో ప్రేమ్ నగర్ ఒకటి. శేరిలింగంపల్లి సర్కిల్-20 కొండాపూర్ డివిజన్‌లోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్ కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉంటున్నా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. రోజు రోజుకు పెరిగిపోతున్న నిర్మాణాలతో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. స్థానికులు తమ సమస్యలపై ప్రతిరోజు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు రోడ్లపై పరుగులు తీస్తున్నా.. మంచి నీళ్ల కోసం గంటల తరబడి నల్లాల దగ్గర పడిగాపులు కాస్తున్నామంటున్నారు. అధికారులు తమ కాలనీ సమస్యలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలంటూ వేడుకుంటున్నారు.

తెలంగాణకు భారీ వర్ష సూచన.. రానున్న నాలుగు రోజుల పాటు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు!

హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం సాయంత్రం నుంచి రానున్న నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. మరోవైపు పగటి పూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా నమోదవుతాయని తెలిపింది.

## : తెలంగాణకు భారీ వర్ష సూచన.. రానున్న నాలుగు రోజుల పాటు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు!

హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఉత్తర దక్షిణ ద్రోణి ప్రభావంతో పాటు ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయని తెలుస్తోంది. అయితే ఈ సాయంత్రం నుంచే వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. రానున్న నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఈ నేపథ్యంలో పశ్చిమ తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.ఈ ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం తెలంగాణలోని నిజామాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఆదిలాబాద్, కొమురంభీమ్, మంచిర్యాల, నిర్మల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు 30 నుంచి 40 కి.మీ వేగంలో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మే 14 , 15 తేదీలలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. 16వ తేదీన కూడా రాష్ట్రంలో పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది.ఇక మరోవైపు చురుక్కా కదులుతున్న నైరుతి రుతుపవనాలు మంగళవారం మధ్యాహ్నం నాటికి దక్షిణ అండమాన్ సముద్రంతో పాటు నికోబార్ దీవులను తాకినట్టు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు కూడా ఈ రుతుపవనాలు విస్తరించినట్లు ఐఎండీ పేర్కొంది.

## తలనొప్పిగా విద్యుత్‌కోతలు.. లబోదిబోమంటున్న వ్యాపారస్తులు

సత్యమేవ జయతే - షాద్‌నగర్

షాద్‌నగర్ : గత బీఆర్ఎస్ హయాంలో వేసవిలో సైతం 24 గంటల నిరంతరం విద్యుత్ సరఫరా అందించింది. దీంతో నాడు వ్యాపారస్తులకు, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరెంటు సమస్య ప్రజలకు తలనొప్పిగా మారింది. విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి షాద్‌నగర్ పట్టణంలో దాపరించింది. సమయపాలన, ముందస్తు సమాచారం లేకుండా అప్రకటిత విద్యుత్ కోతలతో వ్యాపారస్తులతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవికాలం దీనికి తోడు విద్యుత్ సమస్య తలెత్తడంతో ప్రజలు ఉక్కపోతను భరించలేకపోతున్నారు. బయటకు వెళ్దామంటే భానుడి భగ..భగ ఇంట్లో సేదతీరుదామంటే విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. పట్టణంలో చాలా మేరకు విద్యుత్ వినియోగంతో వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అప్రకటిత విద్యుత్‌కోతలతో తమ వ్యాపారాలు అంతంత మాత్రమే నడుస్తున్నాయని, దీంతో కిరాయి కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇక గ్రామీణ ప్రాంతాలలోని రైతుల గోస దేవుడికే ఎరుక అనే విధంగా మారింది. విద్యుత్ వస్తూ పోతూ ఉండడంతో మోటర్లు కాలిపోయి రైతన్నలు అవస్థలు పడుతున్నారు. మోటర్లను రిపేరింగ్ చేయించేందుకు పట్టణంలోని మోటర్ దుకాణాల వద్దకు రైతులు క్యూ కడుతున్నారు.

విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం..






కొన్ని రోజులుగా డీటీపీ, ఆన్‌లైన్ సెంటర్‌తో జీవనోపాధి పొందుతున్నానని షాద్‌నగర్‌కు చెందిన రమేష్ అన్నారు. ఇటీవల అప్రకటిత విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. కష్టమర్లకు ఆన్‌లైన్ సర్వీసులు అందించలేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నారు. దీంతో కనీసం కిరాయి కట్టలేని పరిస్థితి. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తే బాగుటుంది.

సమస్య తలెత్తకుండా చూస్తాం..

విద్యుత్ సమస్య లేకుండా చూస్తాం. సాధ్యమైనంత వరకు నిరంతరం విద్యుత్ అందించేలా చూస్తున్నామని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ వినోద్ చెప్పారు. షాద్‌నగర్ సబ్‌స్టేషన్‌లో సరిపడ మ్యాన్‌పవర్ లేదని, ప్రైవేట్ వ్యక్తులతో పనులు కొనసాగుస్తున్నామని చెప్పారు.

## గొల్కొండలో మందుబాబుల హల్‌చల్.. కటింగ్ షాప్‌లో విధ్వంసం



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ఏదో ఓ మూల హత్యలు, లైంగికదాడులు జరుతూనే ఉన్నాయి. సాయంత్రం అయిందంటే చాలు ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. సోమవారం రాత్రి గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు తాగుబోతులు హల్‌చల్ చేశారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు గోల్కొండలో ఉన్న ఓ కటింగ్ షాప్‌లోకి వెళ్లి విధ్వంసం సృష్టించారు. కటింగ్ షాపు యజమాని నిజామ్‌పై దాడికి పాల్పడ్డారు. దుకాణంలో ఉన్న వస్తువులన్నింటిని పగులగొట్టారు. సామాన్లు అన్నింటిని చిందరవందరగా పడేశారు. ఈ సందర్భంగా స్థానికులు వారిని అడ్డుకోగా వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

**పార్టీ చేసుకుందామని పిలిచి.. విద్యార్థినిపై లైంగిక దాడి**

బయో ఇంజినీరింగ్ ఇంటర్న్‌షిప్ కోసం నగరానికి వచ్చిన ఓ విద్యార్థినిపై ఆమె స్నేహితుడు, మరో యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జారండ్‌కు చెందిన యువతి (20) చెన్నైలోని ఓ కళాశాలలో బయో ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. అదే కళాశాలలో బాచుపల్లి హరితవనం కాలనీకి చెందిన అజయ్ (24) బీటెక్ చదువుతున్నాడు. దీంతో ఇద్దరి మధ్య స్నేహం కుదిరింది. యువతి బయో ఇంజినీరింగ్ కోర్సు పూర్తి కావడంతో జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్‌లో ఇంటర్న్‌షిప్ సీట్ ఇప్పిస్తానని చెప్పిన అజయ్.. ఈనెల 3న ఆమెను చెన్నై నుంచి నగరానికి రప్పించాడు. నిజాంపేట రాజీవ్ గృహకల్ప సముదాయంలోని రూమ్‌కి తీసుకొచ్చాడు. సదరు యువతితో పాటు అజయ్ అతడి స్నేహితుడు హరితో కలిసి మద్యం(వోడ్కా) తాగారు. అర్ధరాత్రి దాటిక యువతిపై మొదట అజయ్.. ఆ తర్వాత హరి లైంగికదాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులిద్దరిని అరెస్టు చేశారు.

# అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. 12ఏళ్లలో రక్షణ శాఖ బడ్జెట్ ఎంత పెరిగిందో తెలుసా..?

అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు.. అన్ని రంగాల్లో స్వయం సమృద్ధితోపాటు అభివృద్ధికి దోహదపడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా రంగాలు మరింత పటిష్టంగా మారాయి.. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ (స్వావలంబన భారతదేశం) పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే.. రక్షణ శాఖను మరింత పటిష్టంచేసింది..

%అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు.. అన్ని రంగాల్లో స్వయం సమృద్ధితోపాటు అభివృద్ధికి దోహదపడుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా చాలా రంగాలు మరింత పటిష్టంగా మారాయి.. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ (స్వావలంబన భారతదేశం) పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే.. రక్షణ శాఖను మరింత పటిష్టంచేసింది.. ఈ క్రమంలో రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. 2013-14లో రూ.2.53 లక్షల కోట్లుగా ఉన్న రక్షణ బడ్జెట్.. 2025-26లో రూ. 6.81 లక్షల కోట్లకు బడ్జెట్ పెరిగిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మేరకు %శ% లో కీలక పోస్ట్ చేసింది."2013-14లో రూ. 2.53 లక్షల కోట్లుగా ఉన్న రక్షణ బడ్జెట్ 2025-26లో రూ. 6.81 లక్షల కోట్లకు పెరిగింది. వ్యూహాత్మక సంస్కరణలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం %-% ఆవిష్కరణలు స్వదేశీ తయారీని పెంచాయి.. భారతదేశాన్ని స్వావలంబన దిశగా.. ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయ రక్షణ ఎగుమతిదారుగా మార్చాయి.. అదే సమయంలో జాతీయ భద్రత %-% ఆర్థిక వృద్ధిని బలోపేతం చేశాయి." అని రక్షణ మంత్రిత్వ శాఖ %శ% లో తెలిపింది.%"భారతదేశ రక్షణ ఎగుమతులు 2013-14లో రూ. 686 కోట్ల నుండి 2024-25లో రూ. 23,622 కోట్లకు పెరిగాయి.. ఇది అప్పటి నుంచి 34 రెట్లు



పెరిగింది. 2024-25లో, ప్రైవేట్ రంగ ఎగుమతులు రూ. 15,233 కోట్లు, %ఱూాఖ%లు రూ. 8,389 కోట్లు, %ఱూాఖ% ఎగుమతులు 42.85% పెరిగాయి. ఎగుమతి అధికారాలు 16.92% పెరిగాయి, ఎగుమతిదారులు 17.4% పెరిగారు. భారతదేశం అమెరికా, ఫ్రాన్స్, అర్మేనియాతో సహా 100ం దేశాలకు ఎగుమతి చేస్తుంది.. 2029 నాటికి రూ. 50,000 కోట్ల ఎగుమతులను లక్ష్యంగా చేసుకుంది.. ఇది దాని ప్రపంచ రక్షణ తయారీ బలోపేతం చేశాయి." అని మరో ట్వీట్ లో తెలిపింది.

దివారం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ ఫెసిలిటీని ప్రారంభించారు. %అవషంశీఖఱతీ.స్త్రశీజ.ఱఅ% ప్రకారం , బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ ప్రారంభం భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. 1998లో ఈ రోజున, అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో, శాస్త్రవేత్తలు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు నిర్వహించడం ద్వారా భారతదేశ బలాన్ని ప్రపంచానికి చూపించారన్నారు.

## అది మళ్లీ రిపీట్ అయ్యిందో.. పాకిస్తాన్‌కు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్ట్రాంగ్

పాకిస్తాన్‌కు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరో సారి కవ్వింపు చర్యలకు పాల్పడితే ప్రపంచ పటంలో పాకిస్తాన్ తన ఉనికిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఆమెరికా ఆద్వర్యంలో రెండు దేశాల మధ్య కాల్పుల విమరణ ఒప్పందం జరిగిన తర్వాత దాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించిన నేపథ్యంలో కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.%ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం అంబికాపుర్‌లో ఏర్పాటు చేసిన 'మోర్ ఆవాస్ మోర్ అధికార్' కార్యక్రమంలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పాకిస్తాన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరో సారి కవ్వింపు చర్యలకు పాల్పడితే ప్రపంచ పటంలో పాకిస్తాన్ తన ఉనికిని కోల్పోవాల్సి వస్తుందని పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. భారత్‌కు ఎవరితోనూ కొట్లాడే ఉద్దేశం లేదని.. కానీ తమ జోలికి వస్తే మాత్రం ఎంతటివారిపైనా ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం అని అన్నారు.



పహల్గామ్‌లో మన ఆడబిడ్డల సిందూరం తుడిచిన ఉగ్రమూకలను వారి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేయడం దేశ శౌర్యానికి నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు.భారత్ ఎప్పుడూ ఉగ్రవాదాన్ని సహించదని..ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతుందని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని అంతంమొందించే విషయంలో భారత సైనిక బలగాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని కేంద్రమంత్రి తెలిపారు. ప్రభుత్వం ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతోనే పాకిస్తాన్ ఎన్ని కుట్రలు పన్నిన భారత్ సైన్యం వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

సత్యమేవ జయతే


## గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..



షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.

### సాయి పూజ విధానం

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి.

సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.

స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.

ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులు

సాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.

సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.

సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.

ాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి.

షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.. లేకపోతే మీరు బాబాను పూజించినా పూర్తి పుణ్యాన్ని పొందలేరు.

## ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!







మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని

# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌ధామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

### మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

### నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

### బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌ధామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

## కృష్ణాష్టమికి 56 రోజుల నైవేద్యాల సమర్పణకు గల రీజన్ ఏమిటంటే?



కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. కృష్ణుడి పుట్టిన రోజుని జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు రాత్రి జన్మాష్టమి పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు.హిందూ మతంలో శ్రీ మహా విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుని ఆరాధనకు విశిష్ట స్థానం ఉంది. కృష్ణుడి అనుగ్రహంతో అన్ని దుఃఖాలను తొలగి.. సుఖ సంతోషాలు, అదృష్టం కలుగుతుందని విశ్వాసం. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ కోసం విష్ణుమూర్తి ఎత్తైన అవతారాల్లో పూర్ణావతారంగా భావించే శ్రీకృష్ణుడిని భావిస్తారు. కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. న జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు ు పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు. అయితే కృష్ణుడికి కేవలం 56 నైవేద్యాలు ఎందుకు సమర్పించబడతాయి.. ఈ సంఖ్యకు హిందూ మతపరమైన ప్రాముఖ్యత ఏమిటి? ఈ రోజు వివరంగా తెలుసుకుందాం.

### 56 నైవేద్యాలకు సంబంధించిన కథ

హిందూ విశ్వాసం ప్రకారం ఒకసారి గోకులంలోని ప్రజలు ఇంద్రుని ప్రత్యేక పూజల కోసం సిద్ధమవుతున్నారు.. అప్పుడు కృష్ణయ్య వారిని దాని వెనుక ఉన్న కారణాన్ని అడిగాడు. అప్పుడు ఇంద్రుడు సంతోషించి మంచి వర్షాలు కురిపిస్తాడని.. మంచి పంటలు పండుతాయని అందుకనే ఇంద్రుడిని పూజిస్తామని.. ఇంద్రుడి సంతోషం కోసం ఇంత పెద్ద పూజ నిర్వహిస్తామని చెప్పారు. అయితే కన్నయ్య ఈ విషయంపై స్పందిస్తూ.. గోవర్ధన్ పర్వతం నుంచి మనకు పండ్లు, కూరగాయలు, జంతువులకు మేత లభిస్తుందని.. అలాంటప్పుడు ఇంద్రుడిని ఎందుకు పూజించాలని పెద్దలను ప్రశ్నించాడు. అంతేకాదు ఇంద్రునికి బదులుగా గోవర్ధనుడిని పూజించాలని ప్రజలకు సూచించాడు.

తనకు గోకుల వాసులు పూజ చేయడం లేదన్న విషయం తెలుసుకున్న ఇంద్రుడు కోపంతో గోకులం మీద ఏడు రోజులపాటు నిరంతరాయంగా వర్షం కురిపించాడు. అయితే వర్షాల నుంచి తనను.. తన గ్రామస్తులను రక్షించడానికి కన్నయ్య చిటికెన వేలు మీద గోవర్ధన పర్వతాన్ని 7 రోజుల పాటు ఎత్తి పట్టుకున్నాడు. అలా ఇంద్రుడి గర్వ భంగం అయ్యేవరకూ కన్నయ్య ఆహారం తీసుకోకుండా తన చిటికెన వేలిపై గోవర్ధన పర్వతాన్ని ఎత్తి పట్టుకున్నాడు. ఎనిమిదవ రోజు ఇంద్రుని గర్వం భంగం అయిన తర్వాత కృష్ణుడి మహిమ తెలుసుకుని క్షమించమని కోరతాడు.. దీంతో అప్పుడు గోకుల వాసులు కృష్ణుడు తినడానికి 56 రకాల నైవేద్యాలను సమర్పించారని నమ్ముతారు.

### నైవేద్యాల సమర్పణ ప్రాముఖ్యత..

హిందూ విశ్వాసం ప్రకారం ఒక రోజులో ఎనిమిది ప్రహార్లు ఉంటాయి. శ్రీకృష్ణుడు రోజుకు ఎనిమిది సార్లు భోజనం చేసేవాడు. దేవతలకు రాజైన ఇంద్రుడికి గుణపాఠం చెప్పేందుకు శ్రీకృష్ణుడు 7 రోజుల పాటు గోవర్ధన పర్వతాన్ని తన వేలికి పట్టుకుని ఉండడంతో ఆహారం తినలేకపోయాడు. అటువంటి పరిస్థితిలో అతనికి ఏడు రోజుల ప్రకారం మొత్తం 56 రకాల నైవేద్యాలను తయారు చేసి సమర్పించినట్లు అప్పటి నుంచి అదే సంప్రదాయం కొనసాగిస్తున్నట్లు విశ్వాసం.

# నల్లమలలో జంగిల్ సఫారీ..

## అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు





నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్తరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

# మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

### ముఖ్యాంశాలు

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

### ఎలా చేరుకోవాలి

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

### ఎక్కడ ఉండాలి

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

## ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. ఢిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

### స్పెయిన్..

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

### స్విట్జర్లాండ్..

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

### లండన్..

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

## ఎడిటోరియల్

# వాణిజ్యమే ట్రంప్ కార్డ్!

మొత్తానికి భారత్- పాకిస్తాన్ ఘర్షణకు తెరదించిన ఘనతను అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తన ఖాతాలో వేసుకున్నారు. 'ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించింది. సరైన సమయంలో విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించినందుకు రెండు దేశాలకూ ధన్యవాదాలు' అంటూ తన ట్రూత్ సోషల్‌లో ట్రంప్ చేసిన పోస్ట్ సభ్యదేశాలనే కాదు, మన దేశంలోని రాజకీయ పక్షాలను కూడా ఆశ్చర్యంలో ముంచెత్తింది. భారత్- పాకిస్తాన్ ఘర్షణలో తలదూర్చబోమంటూ కాల్పుల విరమణకు సరిగ్గా రెండు రోజుల ముందు అమెరికా ఉపాధ్యక్షుడు స్వయంగా చేసిన ప్రకటన ఏ గాలికి కొట్టుకుపోయిందో తెలియదు. ట్రంప్ ప్రకటన వెలువడిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి సైతం తాము ఇరు దేశాల ప్రధానులతోను, జాతీయ భద్రతా సలహాదారులతోనూ చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో ఇరు దేశాలతో వాణిజ్యం నిలిపేస్తానంటూ తాను తేల్చిచెప్పడంతోనే అవి దిగివచ్చాయని, వాణిజ్యాన్ని తాను వాడినట్లుగా ఇతరులెవరూ వాడలేదని ట్రంప్ చెప్పుకున్నారు. నిజమే, వియ్యానికైనా, కయ్యానికైనా వాణిజ్యమే ఆయనకు ట్రంప్ కార్డు. ఇప్పుడు అదే కార్డును ఉపయోగించి, భారత్- పాక్‌లతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోబోతున్నారు. స్వదేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆయన సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నారు. సుంకాల కొరడా ఝుళిపించి, అనేక దేశాలను వాణిజ్య చర్చలకు రప్పించేలా చేయగలిగారు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్విందంటూ ఉక్రెయిన్‌ను తప్పుబట్టి, ఇప్పటివరకూ అమెరికా అందిస్తున్న సహాయాన్ని నిలిపివేస్తామంటూ బెదిరించి, ఆ దేశంలో అరుదైన ఖనిజాల తవ్వకాన్ని గుత్తకు తీసుకున్నారు.కాల్పుల విరమణ తమకు అంగీకారమేనంటూ రష్యా- ఉక్రెయిన్ చేసిన తాజా ప్రకటన దరిమిలా, ఈ ఘనత కూడా ట్రంప్ ఖాతాలోనే పడటం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే, రష్యాతోనూ ఆయన నేరుగా వాణిజ్య ఒప్పందాలకు ఎగబడతారనడంలో సందేహం లేదు. కొత్త బిచ్చగాడు పొద్దెరగడన్నట్లు అధికార పగ్గాలు చేపట్టిందే తడవు దేశదేశాలనూ బెదిరించి మరీ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం పనిగా పెట్టుకున్న ట్రంప్ మహాశయుడు చైనా కొమ్ములు మాత్రం వంచలేకపోయారు. దాంతో బతిమాలి, బుజ్జగించి బీజింగ్‌ను దారికి తెచ్చుకున్నట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. పోటాపోటీగా విధించుకున్న సుంకాలను తగ్గించుకునేందుకు ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా అంగీకారం కుదరడానికి ట్రంప్ ఓ మెట్టు దిగిరావడమే కారణం.రేపోమాపో ఇరాన్‌తోనూ ఇదే విధంగా ఆయన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కరలేదు. అణు ఒప్పందానికి తలొగ్గాలని, లేనిపక్షంలో ఏకాకిని చేసి, ఏ సహాయమూ అందకుండా చేస్తామంటూ ఆ దేశాన్ని దారికి తెచ్చుకునేందుకు అమెరికా కుయుక్తులు పన్నుతోంది. విచిత్రమేమంటే, ఈ ఘర్షణలో ట్రంప్ మహాశయుడు భారత్‌తో సమానంగా పాకిస్తాన్‌ను చూడటం. ఉగ్రవాదానికి పాకిస్తాన్ పాలుపోసి పెంచిందన్న నగ్నసత్యం ఆయనకు తెలియనిదేమీ కాదు. ట్విన్ టవర్స్‌పై దాడికి మూలకారకుడైన ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చి ఆదుకున్నది దాయాది దేశమే. పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారన్నది చేదు నిజం. పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలు తీసింది కూడా పాక్ ఉగ్రవాదులే.ఇవన్నీ తెలిసినా ప్రస్తుత ఘర్షణలో భారత్‌కు ఎంత ప్రాధాన్యమిచ్చారో అంతే ప్రాధాన్యాన్ని పాకిస్తాన్‌కూ ఇవ్వడం వెనుక కారణాలు వేరు. క్రమక్రమంగా చైనా గుప్పిట్లోకి వెళ్లిపోతున్న దాయాది దేశాన్ని మళ్లీ తన అధీనంలోకి తెచ్చుకోవడం, వీలైతే అప్పులిచ్చి 'ఆదుకోవడం' ఆయన ప్రధాన వ్యూహంగా కనబడుతున్నది. భారత్ వద్దు వద్దంటున్నా పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి తాజాగా బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేయడం వెనుక అమెరికా హస్తం ఉందన్న వార్తలు కూడా వినవస్తున్నాయి. ఇది చాలదన్నట్లు కశ్మీర్ విషయంలోనూ మధ్యవర్తిత్వం నెరిపేందుకు ట్రంప్ ఉత్సాహపడుతున్నారు. ఇరుదేశాలకు చెందిన ఈ వివాదంలో ఇతరుల జోక్యం సహించేది లేదంటూ భారత్ పదేపదే తెగేసి చెబుతున్నా, పట్టించుకోకపోవడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. ఒకప్పటిలా పాకిస్తాన్‌తో అంటకాగాలని అగ్రరాజ్యం ఆశిస్తే, ఆసియాలో ప్రబల ఆర్థిక శక్తిగా చైనాకు పోటీగా ఎదుగుతున్న భారత్‌ను దూరం చేసుకున్నట్లే. అదే జరిగితే చైనాను దీటుగా ఎదుర్కొనేందుకు ఆసియాలో పాగా వేయాలన్న అమెరికా కల నెరవేరడం జరగని పని.- ఇప్పటికే పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయిన పాకిస్థాన్ మన దేశంతో యుద్ధానికి కాలుదువ్వుతుండడం ఏమాత్రం ప్రయోజనం కలిగించదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్గతంగా బలూచిస్థాన్ తిరుగుబాటు సంఘర్షణలు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నా నివారించలేని నిస్సహాయ స్థితిలో పాక్ కొట్టుమిట్టాడుతోంది. దీనికి తోడు పుండు మీద కారం జల్లినట్టు ఆర్థిక కుంగుబాటు పాక్‌ను పట్టిపీడిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ ప్రకారం యుద్ధాన్ని భరించే పరిస్థితి పాక్‌కు ఏమాత్రం లేదు. ఈ నేపథ్యంలో భారత్‌తో యుద్ధం సాగించడానికి రణతంత్రం రూపొందించడం చేతకాని తనమే. అనేక నిత్యావసరాల కోసం ఇతర దేశాలపై పాకిస్థాన్ ఆధారపడుతోంది. దివాలా స్థితిలో ఉన్న పాక్‌ను చైనా, సౌదీ అరేబియా, ఖతార్‌తోపాటు ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ (ఐఎంఎఫ్) లే ఆర్థికంగా ఆదుకొంటూ వస్తున్నాయి.2024 డిసెంబర్ నాటికి పాకిస్థాన్ అప్పు 131 బిలియన్ డాలర్లు కాగా, మళ్లీ ఇప్పుడు కొత్త రుణం కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి ముందు మోకరిల్లవలసి వచ్చింది.

# రిజర్వేషన్లపై కులగణన ప్రభావం



భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు. అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది.తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది.రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది.ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది.

తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# ఇరుకునపడిన ఈశాన్య భారతం

భారతదేశం ఈశాన్యం, తూర్పు ప్రాంతాలలోని అసోం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపురలను సెవెన్ సిస్టర్స్‌గా వ్యవహరిస్తారు. ఈ రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్ భౌగోళిక, రాజకీయ నేపథ్యంలో ప్రత్యేకమైనవి. ఈ రాష్ట్రాలు బంగ్లాదేశ్, చైనా, మయన్మార్, భూటాన్‌లతో సరిహద్దులను పంచుకుంటాయి. ఇవి భారతదేశ భద్రతా వ్యవస్థలో కీలకమైన సరిహద్దుగా మారా యి. భారతదేశం పాకిస్తాన్ వివాదం కొన్ని విధాలైన సవాళ్లను తీవ్రతరం చేస్తున్నది. భద్రతాపరమైన సవాళ్లు ఈశాన్యానికి తిరుగుబాట్ల చరిత్ర ఉంది. నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగలిమ్ (ఎన్ఎస్‌సిఎన్) యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం (యుఎల్ఎఫ్ఎ) వంటి గ్రూప్‌లు ఈ ప్రాంత ప్రజలలోని అసంతృప్తిని ఉపయోగించుకుంటున్నాయి. పాకిస్తాన్, చైనాలు ఈ ప్రాంతాన్ని అస్థిరపరచే లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని భారత ప్రభుత్వం భావిస్తోంది. పాక్ నిఘా సంస్థలు బంగ్లాదేశ్ ద్వారా తిరుగుబాటు గ్రూప్‌లకు మద్దతు ఇస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుత వివాదం అటువంటి కార్యకలాపాలకు మరింత ఊతం ఇవ్వవచ్చు. ఎందుకంటే పాకిస్తాన్ కశ్మీర్ నుంచి భారతదేశం దృష్టిని మళ్లించడానికి ఇక్కడి చిచ్చును తీవ్రతరం చేయవచ్చు. బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ముఖ్యంగా 2024 ఆగస్టులో బంగ్లా ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతురాలై, మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆదేశంలో రాజకీయ అస్థిరత పెరిగింది. హసీనా ప్రభుత్వం గతంలో తిరుగుబాటు గ్రూప్‌లపై కఠిన చర్యలు తీసుకుంది. సరిహద్దు భద్రత విషయంలో భారతదేశానికి సహకరించింది. అయితే, బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం చైనా, పాకిస్తాన్ వైపు మొగ్గుచూపడం ఆందోళనలను రేకెత్తిస్తోంది. భారత్– పాక్ యుద్ధం జరిగితే, ఈశాన్య భారతాన్ని బంగ్లాదేశ్, చైనా విలీనం చేసుకోవాలని రిటైర్డ్ మేజర్ జనరల్ ఎఎల్ ఎం ఫజూర్ రెహమాన్ వంటి బంగ్లా నాయకులు చేసిన రెచ్చగొట్టే ప్రకటనలు ఉద్రిక్తతలను పెంచాయి.ఇది రాజకీయ ఎత్తుగడగా తీసివేసినా, ఇలాంటి వాగుడు భారత వ్యతిరేక భావనను, సరిహద్దు ఉగ్రవాదాన్ని పెంచే ప్రమాదం ఉంది. అసోం, త్రిపుర, మేఘాలయ, మిజోరాంలలో 4,096 కిలోమీటర్ల మేరకు ఉన్న భారత– బంగ్లాదేశ్ సరిహద్దు ద్వారా అక్రమ వలసలు, ఆయుధాల అక్రమరవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లోని జమాతే– ఇ– ఇస్లామీ, అన్సరుల్లా బంగ్లా టీమ్ వంటి ఇస్లామిక్ గ్రూప్ లపై తాత్కాలిక ప్రభుత్వం నియంత్రణలను సడలించడం వల్ల భారతదేశం తూర్పు ప్రాంతంలో మళ్లీ టెర్రరిస్ట్ నెట్ వర్క్ బలపడవచ్చు. బంగ్లాదేశ్‌లో చైనా ప్రభావం పెరుగుతున్న తీరు, భారత చైనా సరిహద్దుల్లో దాని విస్తరణ విధానాలు మరింత ముప్పు కలిగిస్తున్నాయి. ఈశాన్య ప్రాంతం, ముఖ్యంగా అరుణాచల్‌ప్రదేశ్ భారత– చైనా సంబంధాలలో ఒక కీలకమైన అంశం.చైనా ఈ ప్రాంతాన్ని –దక్షిణ టిబెట్–గా పేర్కొంటోంది. ఇక బంగ్లాదేశ్‌తో ఓడ రేవులు, మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ప్రాజెక్టులు వ్యూహాత్మకంగా భారతదేశాన్ని చుట్టుముట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈశాన్య భారతం ప్రధాన భూభాగానికి అనుసంధానంగా ఉన్న ఇరుకైన స్ట్రిప్ సిలిగురి కారిడార్ సమీపంలోప్రతిపాదించిన చైనా వైమానిక స్థావరం భారతదేశం భద్రతాపరమైన ఆందోళనలను పెంచుతోంది. భారత్ పాక్ వివాదంవల్ల చైనా భారతదేశంతో గల తన పశ్చిమ సరిహద్దుపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంది. 1971 భారతదేశంతో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌కు చైనా ఆయుధాలు సరఫరా చేయడంతోపాటు అన్ని విధాలా మద్దతు ఇచ్చింది.అలాంటి చైనా ఇప్పుడు భారతదేశాన్ని బలహీనపరచడానికి పాకిస్తాన్‌కు



మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. చైనా పాకిస్తాన్ సమన్వయంతో నడిపే వ్యూహం భారతదేశం సైనిక వనరులను దెబ్బతీయవచ్చు. అలాగే పాక్–, చైనా, అస్థిర బంగ్లాదేశ్‌లతో కూడిన మూడు దేశాలను భారతదేశం వ్యూహాత్మకంగా ఎదుర్కోవలసి రావచ్చు. వాణిజ్యం, కనెక్టివిటీ కోసం ఈశాన్య రాష్ట్రాలు బంగ్లాదేశ్ పై ఎక్కువ ఆధారపడతాయి. చిట్టగాంగ్ ఓడరేవు, అగర్తల– అఖౌరా ప్రాజెక్టు వంటి రైలు మార్గాల ప్రాధాన్యత ఈ ప్రాంతం అంతర్జాతీయ మార్కెట్లతో ఏకీకరణకు దోహదపడుతుంది. 2022– 23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం– బంగ్లాదేశ్ మధ్య జరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 15.9 బిలియన్ అమెరికా డాలర్లు. ఇది ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు మద్దతు నిస్తోంది. బంగ్లాదేశ్ ఈ ప్రాంతానికి 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేస్తుంది.భారత– పాకిస్తాన్ వివాదం, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక భావనలు, దిగజారుడు ధోరణులు భారత్– బంగ్లాదేశ్ సంబంధాలకు ముప్పుగా కన్పిస్తున్నాయి. యూనస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా భారతదేశం 2025 ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ఎగుమతుల కోసం ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాలను ఉపసంహరించుకుంది. ఇది ఆర్థిక పతనానికి దారితీసే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. వాణిజ్యం, కనెక్టివిటీలో ఏర్పడుతున్న అంతరాయాలు ఈశాన్యాన్ని ఒంటరిగా చేస్తాయి. భారతదేశం– యాక్ట్ ఈస్ట్ –విధానాన్ని, బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్ ఆర్థిక కౌన్సిల్ (బిఐఎంఎస్ టిఇసి) వంటి ప్రాంతీయ ఏకీకరణ ప్రయత్నాలనూ బలహీన పరుస్తాయి.బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం, భారత్– పాక్ వివాదం వల్ల శరణార్థుల సంక్షోభం మళ్లీ తలెత్తే ప్రమాదం ఉంది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి సమయంలో లక్షలాది మంది బంగ్లాదేశీయులు భారతదేశానికి పారిపోయారు. మళ్లీ ఇలాంటి అస్థిరత మళ్లీ వలసలకు దారితీయవచ్చు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలసవచ్చిన వారే కోటీ 50 లక్షలకు పైగా ఉన్నారని అంచనా. ఇప్పటికే పలు సామాజిక ఉద్రిక్తతలతో పోరాడుతున్న ఈశాన్య ప్రాంతం దుర్బలంగా ఉంది. దీనికి తోడు బంగ్లాదేశీ జాతీయులు ఆశ్రయం పొందకుండా నిరోధించాలని నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ భారత ప్రభుత్వాన్ని కోరుతోంది. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడుల భారతదేశంలో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. జాతి, మతపరమైన అంశాలలో సున్నిత లోపాలు గల ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్‌లో మతపరమైన ఉద్రిక్తతలకు ఆజ్యంపోసే ప్రమాదమూ ఉంది.అవామీలీగ్ షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేసిన విద్యార్థుల తిరుగుబాటు తర్వాత బంగాదేశ్‌లో రాజకీయ చిత్రం అస్థిరంగా ఉంది. మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాలను, పెరుగుతున్న మతోన్మాదం, భారత దేశంతో దెబ్బతిన్న సంబంధాల మధ్య చాలా సవాళ్లను ఎదుర్కొంటోంది. మొదటినుంచి భారత దేశాన్న శత్రువుగా భావించే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారం అందుకొనే అవకాశం ఉంది. అదే జరిగితే, బంగ్లాదేశ్ చైనా, పాకిస్తాన్‌లకు మరింత దగ్గరయ్యే వీలు ఉంది. ఈమధ్య కొత్తగా భారతీయ వస్తువులను బహిష్కరించాలని సమర్థించే ఇండియా అవుట్ ప్రచారం మొదలైంది. హసీనాకు భారతదేశం మద్దతు ఇస్తున్నదన్న భావనతో ఆజ్యంపోసుకున్న ఈ ప్రచారం భారత వ్యతిరేకతను ప్రతిబింబిస్తోంది. ఈ మార్పు భారతదేశంపై వ్యూహాత్మక ప్రభావాన్ని చూపుతుంది.హసీనా ప్రభుత్వం ఉగ్రవాద నిరోధక చర్యలు చేపట్టడమే కాకా, కనెక్టివిటీ ప్రాజెక్టులను సులభతరం చేసింది. కానీ, తాత్కాలిక ప్రభుత్వం ఇస్లామిక్ నాయకులను విడుదల చేయడం, చైనా, ఇస్లామాబాద్‌లతో సంబంధాలు ఆ ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తున్నాయి. చైనా బంగ్లాదేశ్ కు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆఫర్ చేయడం, బంగ్లాలోని ఇస్లామిక్ వర్గాలకు పాక్‌తో గల అనుబంధం, బంగ్లాదేశ్‌ను భారత వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మార్చవచ్చు. ఇది భారతదేశం తూర్పు ప్రాంతం భద్రతను క్లిష్టతరం చేయవచ్చు. భారత్ పాకిస్తాన్ వివాదం, ప్రాంతీయ అస్థిరత ప్రభావాన్ని తగ్గించడానికి, భారతదేశం బహుముఖ వ్యూహాన్ని అవలంబించాలి.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్యం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్లలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డు పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డు పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్లు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?

నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మద్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:



4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉధృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.

సత్యమేవ జయతే



# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.
శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.



సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.
సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.
లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.
లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హోటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# అనిర్వచనీయమైన అనుభూతిని పంచే పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళ్లు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.
ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.
పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.